


రాయలసీమ.. ఇక కోనసీమ
19 నియోజకవర్గాలను తాకుతూ..
పది రిజర్వాయర్లను నింపుతూ..
738 కిలోమీటర్లు ప్రయాణించి..
కుప్పానికి చేరుకున్న కృష్ణమ్మ..
రాయలసీమను కోనసీమ చేసేలా..
రికార్డు స్థాయిలో హంద్రీనీవా పనులు..
నాడు సెట్టింగులతో మాయ చేసిన జగన్..
నేడు నిజంగానే జలకళ తెచ్చిన చంద్రబాబు..
కృష్ణమ్మకు జల హారతినిచ్చి..
మోడు బారిన బీడు భూముల్లో,
పచ్చని పైరు పంటల సుందర దృశ్యాల్ని
ఆవిష్కరిస్తున్న అపరథ భగీరథుడికి
స్వాగతం.. సుస్వాగతం..
గురజాల జగన్ మోహన్
శాసనసభ్యులు, చిత్తూరు.








కుప్పం పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబుకు స్వాగతం పలుకుతున్న ఎంపీ ప్రసాదరావు, మంత్రి రామానాయుడు, ఎమ్మెల్యేలు అమరనాథరెడ్డి, థామస్, ఎమ్మెల్సీ శ్రీకాంత్, కలెక్టర్ సుమిత్ కుమార్, జేసీ విద్యాధరి, డీఎఫ్‌వో భరణి

పుంగనూరును పట్టించుకోరా?

టీడీపీ శ్రేణులపై అక్రమ కేసుల కథ కంచికేనా? - చంద్రబాబైనా పట్టించుకోకపోతే ఎలాగని పార్టీ వర్గాల వేదన

పుంగనూరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): గత వైసీపీ పాలనలో రాష్ట్రంలో ఎక్కడాలేని విధంగా పుంగనూరు నియోజకవర్గంలో టీడీపీ శ్రేణులు అక్రమ కేసులు, రౌడీషీట్లు, ఆస్తినష్టాలు తదితర సమస్యలతో నరకం చూశారు.టీడీపీ జెండా ఎక్కడా కనిపించరాదని వైసీపీ నేతల హుకుంతో ఆ పార్టీ నేతలు చేసిన దాష్టీకాలు అన్నీఇన్నీ కావు.2024 ఎన్నికల నాటికి పుంగనూరులో టీడీపీ సహా ప్రతిపక్ష పార్టీలేమీ ఉండకూడదనే విధంగా నాటి మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, రాజంపేట ఎంపీ మిథున్‌రెడ్డి, తంబళ్లపల్లె ఎమ్మెల్యే ద్వారకనాథరెడ్డి వ్యవహరించగా పోలీసు, రెవెన్యూ శాఖలతో పాటు అధికారయంత్రాంగం మొత్తం వారు చెప్పినట్లు నడుచుకుంది.ఏ ఎన్నిక జరిగినా ప్రతిపక్షాలను నామినేషన్లు వేయకుండా ఏకగ్రీవాలు చేసుకోవడం, అడ్డువచ్చిన విపక్ష నేతలు, కార్యకర్తలపై దౌర్జన్యాలు, అరాచకాలు చేయడం, తిరిగి బాధితులపైనే తప్పుడు కేసులు పెట్టడం, ఆర్థికమూలాలు దెబ్బతీయడం జరిగింది. 2023 ఆగస్టు నాలుగోతేది అప్పటి ప్రతిపక్ష నేత చంద్రబాబు ప్రాజెక్టుల సందర్శన కార్యక్రమంలో భాగంగా చిత్తూరుకు వెళ్లాల్సి ఉండగా మార్గ మధ్యమైన పుంగనూరులోకి రానివ్వమంటూ వైసీపీ శ్రేణులు నిరసన ర్యాలీ చేశారు. టీడీపీ శ్రేణులు భారీగా పుంగనూరుకు వచ్చి చంద్రబాబు కోసం ఎదురు చూస్తుండగా పట్టణంలోకి అనుమతిలేదంటూ పోలీసులు బారికేడ్లు పెట్టి రెచ్చగొట్టారు. పోలీసులు, టీడీపీ శ్రేణుల మధ్య వాగ్వాదాలు జరిగాయి. ఈ నేపథ్యంలో పోలీసులు లాఠీలతో కొందరి తలలు పగలకొట్టడంతో ఉద్రిక్త పరిస్థితులు ఏర్పడ్డాయి. అదే సమయంలో అంగళ్లలో చంద్రబాబుపై వైసీపీ నేతలు రాళ్లదాడి చేశారని తెలియడంతో టీడీపీ కార్యకర్తలు ఆందోళనతో ఎదురుతిరిగారు. పోలీసుల లాఠీచార్జ్‌తో టీడీపీ కార్యకర్తలు దాదాపు 100మందికి పైగా గాయపడ్డారు. అలాగే పోలీసులు కూడా 13మంది గాయపడ్డారు. ఈ ఘటనపై నాటి డీఎస్పీ సుధాకర రెడ్డి, సీఐలు గంగిరెడ్డి, చంద్రశేఖర్, ఉమామహేశ్వరరావు తదితరులు ఏ1గా పుంగనూరు టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డిపై 7 కేసులు కఠినమైన సెక్షన్లతో నమోదు చేశారు. ప్రస్తుత జిల్లా ఇన్‌చార్జి మంత్రి మండిపల్లి రాంప్రసాద్‌రెడ్డి ,పలువురు ఎమ్మెల్యేలతో పాటు 600మందిపై కేసులు పెట్టారు. ఒక్కో నేతను మూడు, నాలుగు, ఐదు కేసుల్లో ముద్దాయిగా చూపి బెయిల్ వచ్చిన వెంటనే మరో కేసులో అరెస్టు చేశారు.పుంగనూరు నియోజకవర్గ ప్రజలు భయానక వాతావరణంలో కాలం గడిపారు. బీసీవై పార్టీ అధ్యక్షుడు రామచంద్ర యాదవ్ ఇంటిపై వందలాదిమంది వైసీపీ శ్రేణులు దాడి చేసి కార్లు, ఇల్లు ధ్వంసం చేశారు. దాదాపు 300మంది టీడీపీ శ్రేణులపై రౌడీషీట్లు తెరిచి ఎన్నికల్లో ఏజెంట్లుగా కూర్చోకుండా చేశారు. నియోజకవర్గంలో సుమారు 1000 మంది తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలపై తప్పుడు కేసులు, రౌడీషీట్లు వున్నాయి.గత ఏడాది కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడంతో వారంతా ఊపిరి పీల్చుకున్నారు.తమపై పెట్టిన తప్పుడు కేసులు, రౌడీషీట్లు ఎత్తివేయాలని కోరుకున్నారు. ఏడాది దాటినా కేసులు తొలగించకపోవడంతో వారు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.జిల్లా ఇన్‌చార్జి మంత్రి రాంప్రసాద్‌రెడ్డి పుంగనూరు వచ్చినప్పుడల్లా ఈ విషయం గుర్తు చేస్తూనే వున్నారు.ఆయన కూడా అధికారులకు ఆదేశాలు ఇస్తూనే వున్నారు.అయినా కేసులు, రౌడీషీట్లు అలాగే వున్నాయి.కుప్పం పర్యటనలో వున్న సీఎం చంద్రబాబు అయినా ఈ విషయంలో శ్రద్ధ తీసుకుని తమపై కేసులు ఎత్తివేయించాలని వారు కోరుతున్నారు.

ఇన్‌చార్జికి దక్కని ప్రోటోకాల్ పదవి

ఎన్డీఏ కూటమి ప్రభుత్వం రావడంతో పుంగనూరులో ప్రశాంత వాతావరణం నెలకొంది.టీడీపీ ఇన్‌చార్జి చల్లా రామచంద్రారెడ్డి పార్టీ శ్రేణులకు అండగా ఉంటున్నారు. పార్టీ కార్యక్రమాలన్నీ శ్రద్ధగా చేపడుతున్న చల్లా రామచంద్రారెడ్డికి ప్రోటోకాల్ పదవి వస్తుందని ఆయన అనుచరులతో పాటు పార్టీ వర్గాలు ఆశించాయి.అలాగే పార్టీ కోసం కష్టపడిన చౌడేపల్లి మండలం ఎర్రగంగినపల్లెకు చెందిన ఎం.లక్ష్మణరాజు (పతిరాజు) బోయకొండ ఆలయ ఛైర్మన్ పదవిని ఆశిస్తున్నారు.విపక్షంలో వుండగా పార్టీ కోసం కష్టపడ్డ నేతలు, నానా ఇబ్బందులు పడి పార్టీకి అండగా నిలిచిన నాయకులు కూడా పదవులు ఇస్తారని ఆశపడుతున్నారు. ఇప్పటికైనా పుంగనూరు నియోజకవర్గ అభివృద్ధితో పాటు టీడీపీ పటిష్టతపై చంద్రబాబు ప్రత్యేక దృష్టి సారించాలని కార్యకర్తలు కోరుకుంటున్నారు.

ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి చట్టాలు సరిపోవు

పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్



ఎస్సీ, ఎస్టీ జాతీయ కమిటీ సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే మురళీ మోహన్

చిత్తూరు అర్బన్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధికి చట్టాలు సరిపోవని.. గ్రామస్థాయికి తీసుకెళ్లి అమలు చేసినప్పుడే లక్ష్యం నెరవేరుతుందని పూతలపట్టు ఎమ్మెల్యే మురళీ మోహన్ చెప్పారు. ఒడిశా రాష్ట్రం భువనేశ్వర్‌లోని లోక్‌సేవ భవన్‌లో శుక్రవారం జాతీయ ఎస్సీ, ఎస్టీ సంక్షేమ కమిటీ సమావేశం జరిగింది. లోకసభ స్పీకర్ డాక్టర్ ఓం బిర్లాతోపాటు పలు రాష్ట్రాల సీఎంలు, ఎంపీలు, ఎమ్మెల్యేలు పాల్గొన్నారు. ఎస్సీ, ఎస్టీ వర్గాల అభివృద్ధి, సంక్షేమం కోసం పలు రాష్ట్రాలు అనుసరిస్తున్న విధానాలు, సమస్యల పరిష్కార మార్గాలపై చర్చించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. వెనుకబడిన వర్గాలు అభివృద్ధి చెందాలంటే విద్య, ఉపాధి, నైపుణ్యాభివృద్ధి, సామాజిక న్యాయంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు. స్థానిక సమస్యలను జాతీయ స్థాయిలో చర్చించడం వల్ల పథకాల అమలులో సమన్వయం ఏర్పడుతుందన్నారు.

రెట్టింపు వర్షపాతం నమోదు

చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లావ్యాప్తంగా ఆగస్టు నెలలో సగటుకు మించి శుక్రవారం నాటికి రెట్టింపు వర్షపాతం నమోదైంది. ఈనెల సగటు వర్షపాతం 121.2 మి.మీ కాగా శుక్రవారంనాటికి రెట్టింపుగా 242.1 మి.మీ వర్షం కురిసింది. 28 మండలాల్లో సగటుకు 20శాతం మించి వర్షపాతం నమోదవగా, మరో మూడు మండలాల్లో 20 శాతంలోపు వర్షం కురిసింది. కుప్పం మండలంలో మాత్రం 112 మి.మీ బదులు ఇప్పటివరకు 108 మి.మీ వర్షం పడింది. గడిచిన 24 గంటల్లో జిల్లావ్యాప్తంగా 19 మండలాల్లో వర్షపాతం నమోదైంది. అత్యధికంగా కార్వేటినగరంలో 38.6, అత్యల్పంగా చౌడేపల్లెలో ఒక మి.మీ. వర్షం కురిసింది. మండలాలవారీగా.. తవణంపల్లెలో 38.2, నగరిలో 27.6, చిత్తూరు అర్బన్‌లో 25.2, విజయపురంలో 24.2, గంగాధరనెల్లూరులో 22, శ్రీరంగరాజపురంలో 18.4, నింద్రలో 11.2, బంగారుపాళ్యంలో 10, యాదమరిలో 7.4, పెనుమూరులో 7, పాలసముద్రంలో 5.2, పెద్దపంజాణిలో 4.2, ఐరాలలో 4, వెదురుకుప్పంలో 3.4, చిత్తూరు రూరల్‌లో 3.2, పుంగనూరులో 2, పూతలపట్టులో 1.4 మి.మీ వర్షపాతం నమోదయ్యింది.

సీఎం జలహారతి ఏర్పాట్లను పర్యవేక్షించిన మంత్రి నిమ్మల




సభా ప్రాంగణంలో ఏర్పాట్లు - సీఎం ఆవిష్కరించనున్న హంద్రీనీవా పైలాన్ నిర్మాణం

కుప్పం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి):మొక్కవోని సంకల్పంతో ముఖ్యమంత్రి చంద్రబాబు శ్రీశైలం నుంచి తీసుకువచ్చిన కృష్ణా జలాలకు కుప్పంలోని హంద్రీనీవా కాలువ వద్ద శనివారం జలహారతి ఇవ్వనున్నారు. కుప్పం మండలం పరమసముద్రం చెరువుతోపాటు సమీపంలోని కాలువ వద్ద ఇందు కోసం జరుగుతున్న ఏర్పాట్లను నీటిపారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు ఇంజనీర్లతో కలిసి శుక్రవారం పర్యవేక్షించారు. జలహారతి ఇవ్వనున్న హంద్రీనీవా సుజల స్రవంతి కాలువలోకి మెట్లు నిర్మించడమేకాక, రెయిలింగ్ అమర్చి సుందరంగా తయారు చేశారు.ఈ కాలువ ఒడ్డునే ఆవిష్కరించనున్న పైలాన్ నిర్మాణం కూడా పూర్తయింది. పరమసముద్రం చెరువుకు మరోవైపు సీఎం పాల్గొననున్న బహిరంగ సభా వేదిక నిర్మించారు.నియోజకవర్గంలోని అన్నదాతలు, ఇతర ప్రజలను ఉద్దేశించి ఈ సభావేదికనుంచి చంద్రబాబు ప్రసంగిస్తారు. అన్ని కార్యక్రమాలు పూర్తయిన తర్వాత శనివారం సాయంత్రం సీఎం తిరుగు ప్రయాణానికి అవసరమైన హెలిప్యాడ్‌ను సైతం పరమసముద్రం గ్రామ సమీపంలోనే నిర్మించారు.మంత్రి రామానాయుడు శుక్రవారం మధ్యాహ్నానికి కుప్పం చేరుకుని పరమసముద్రం చెరువు, హంద్రీనీవా కాలువను పరిశీలించారు. బహిరంగ సభ ప్రాంతం, హెలిప్యాడ్ వద్దకు వెళ్లి ఏర్పాట్లను పర్యవేక్షించారు. హంద్రీ-నీవా కాలువలో నీటి ప్రవాహం, చెరువుకు చేరుతున్న నీటి పరిమాణం తదితర అంశాల గురించి హెచ్ఎన్ఎస్ఎస్ ఇంజనీర్లతో చర్చించారు.

సీఎం పర్యటన ఇలా....

10.30 ఏఎం : పరమసముద్రం చెరువు వద్ద హంద్రీనీవా కాలువ నిర్మాణం పూర్తయిన గుర్తుగా పైలాన్ ఆవిష్కరణ

11.15 ఏఎం : హంద్రీనీవా కాలువలో జలహారతి

11.20 ఏఎం - 11.50 ఏఎం : బహిరంగ సభ, వివిధ పరిశ్రమల ప్రతినిధులతో ఎంవోయూలపై సంతకం

11.50 ఏఎం - 01.20 పీఎం : ప్రజలనుద్దేశించి ప్రసంగం

02.00 పీఎం - 03.45 పీఎం : వివిధ పరిశ్రమల ప్రతినిధులు, ఇతర ముఖ్యులతో సమావేశం

03.50 పీఎం : పరమసముద్రం హెలిప్యాడ్‌కు చేరుకుని తిరుగుపయనం.

హైరోడ్డు విస్తరణకు సీఎం గ్రీన్ సిగ్నల్

చిత్తూరు సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు హై రోడ్డు విస్తరణకు సీఎం చంద్రబాబు గ్రీన్ సిగ్నల్ ఇచ్చారు. శుక్రవారం కుప్పం పర్యటనకు వచ్చిన చంద్రబాబును చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ కలిశారు. హైరోడ్డు విస్తరణ అవసరాన్ని, ప్రాముఖ్యతను వివరించారు. దీంతో సానుకూలంగా స్పందించిన సీఎం చంద్రబాబు పక్కనే ఉన్న కలెక్టర్ సుమిత్ కుమార్‌ను పిలిపించి మాట్లాడారు.ఎంత నిధులు అవసరమనే ప్రతిపాదనను పంపించాలని, వీలైనంత త్వరగా పనులు చేపట్టాలని సీఎం సూచించారు.

స్వర్ణ నెమలిపై శివపుత్రుడు



ఐరాల(కాణిపాకం),ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): కాణిపాక ఆలయ బ్రహ్మోత్సవాల్లో భాగంగా శుక్రవారం రాత్రి వరసిద్ధి వినాయకస్వామి స్వర్ణ నెమలి వాహనంపై దర్శన మిచ్చారు.కాణిపాకం, చినకాంపల్లె, కొత్తపల్లె,చిగరపల్లె, అగరంపల్లె, వడ్రాంపల్లె, దామరగుంట, కురప్పల్లె గ్రామాలకు చెందిన రెడ్డి వంశస్థులు ఉభయదారులుగా వ్యవహరించారు. ఉదయం స్వామికి ఉభయదారుల ఆధ్వర్యంలో అభిషేకం చేశాక సిద్ధి, బుద్ధి సమేత వరసిద్ధి వినాయక స్వామి ఉత్సవ విగ్రహాలను నెమలి వాహనంపై ఉంచి బాజా,భజంత్రీలు వాయిస్తూ కాణిపాక పురవీధుల్లో ఊరేగించారు.రాత్రి ఉభయదారులు గంగుంద్ర మండపం వద్ద నుంచి ఉభయ వరసను తీసుకురాగా అలంకార మండపంలో ఉత్సవ విగ్రహాలకు పూజలు నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలు అందించారు.అనంతరం సిద్ధి,బుద్ధి సమేత వరసిద్ధి వినాయకస్వామి ఉత్సవ విగ్రహాలను స్వర్ణ నెమలి వాహనంపై కూర్చోబెట్టి పురవీధుల్లో ఘనంగా ఊరేగించారు.సర్పంచ్ శాంతిసాగర్‌రెడ్డి, ఈవో పెంచల కిషోర్, ఏఈవో రవీంద్రబాబు, సూపరింటెండెంట్లు వాసు, కోదండపాణి పాల్గొన్నారు.బ్రహ్మోత్సవాల్లో భాగంగా శనివారం మూషిక వాహన సేవను నిర్వహించనున్నారు.

దొంగతనం కేసులో ముగ్గురికి ఆరునెలల జైలు

చిత్తూరు లీగల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఓ దొంగతనం కేసులో ముగ్గురికి ఆరునెలల జైలుశిక్ష విధిస్తూ చిత్తూరు న్యాయస్థానం తీర్పుచెప్పింది. కాణిపాకానికి చెందిన హేమచంద్ర, ప్రకాశం జిల్లాకు సురేష్, సత్యసాయి జిల్లాకు చెందిన వరప్రసాద్‌లు ఈ ఏడాది జనవరి 8న చిత్తూరు సమీపాన ఉన్న చెర్లోపల్లె గ్రామానికి చెందిన తేజ ఇంట్లో 30 గ్రాముల బంగారు నగలను చోరీ చేశారు. దీనిపై చిత్తూరు పోలీసులు కేసు నమోదు చేసి నిందితులను పట్టుకుని, రిమాండ్‌కు తరలించారు. ఈ కేసు శుక్రవారం మూడో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టులో వాయిదా వచ్చింది. నేరం రుజువు కావడంతో ఒక్కొక్కరికి ఆరు నెలల జైలుశిక్ష, రూ.వెయ్యి జరిమానా విధిస్తూ న్యాయమూర్తి శిరీష తీర్పు చెప్పారు. ఈ కేసును ఏపీపీ స్వాతి వాదించారు.

చిత్తూరు డెయిరీ లిక్విడేటర్ పదవీకాలం పొడిగింపు

చిత్తూరుకలెక్టరేట్,ఆగస్టు 29(ఆంధ్రజ్యోతి): చిత్తూరుజిల్లా సహకార పాలఉత్పత్తిదారుల సంఘం లిమిటెడ్ (చిత్తూరు డెయిరీ) లిక్విడేటర్ పదవీకాలాన్ని ఏడాదిపాటు పొడిగిస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులుజారీచేసింది. ఆంధ్రప్రదేశ్ డెయిరీడెవలప్‌మెంట్ కార్పొరేషన్ ఫెడరేషన్‌పరిధిలో ఉంటూ ప్రస్తుతం చిత్తూరుజిల్లా సహకార పాలఉత్పత్తిదారుల సంఘం లిమిటెడ్ లిక్విడేషన్‌కు గురైంది. లిక్విడేటర్ పదవీకాలాన్ని 2025 జూలై 27 నుంచి 2026 జూలై 26వరకు పొడిగించారు.ప్రస్తుతం చిత్తూరు డివిజనల్ సహకార అధికారి (డీఎల్‌సీవో) వెంకటరమణ చిత్తూరు డెయిరీకి లిక్విడేటర్‌గా కొనసాగుతున్నారు.

అబద్ధపు ప్రచారం

వైసీపీ కార్యకర్తపై కేసు

చిత్తూరు అర్బన్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు నియోజకవర్గ వైసీపీ సోషల్ మీడియా కార్యకర్తపై ఒకటో పట్టణ పోలీసులు కేసు నమోదు చేశారు. సీఐ మహేశ్వర తెలిపిన వివరాల మేరకు.. చిత్తూరు నియోజకవర్గ వైసీపీ ఇన్‌చార్జి విజయానందరెడ్డి వద్ద జీడీనెల్లూరు మండలం కొత్రకోనకు చెందిన కుశాల్‌రెడ్డి సోషల్ మీడియా కార్యకర్తగా పనిచేస్తున్నాడు. వినాయకచవితి రోజున ఓ వ్యక్తి మద్యం తాగి మృతి చెందితే.. దానికి సీఎం చంద్రబాబే కారణమని చెబుతూ.. తాగిన మద్యంషాపు చిత్తూరు ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్‌కు చెందినదిగా సోషల్ మీడియాలో పోస్టుచేశాడు. ఈ పోస్టుపై టీడీపీకి చెందిన మాపాక్షి వెంకటేశ్ ఇచ్చిన ఫిర్యాదుపై పోలీసులు కేసు నమోదు చేశారు. శుక్రవారం కుశాల్‌రెడ్డిని అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించారు.

ఎన్నికల ఆపరేటర్లకు స్థానచలనం


చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు జిల్లా పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల్లో ఈఆర్వో, ఏఈఆర్వో కార్యాలయాల్లో పనిచేస్తున్న 43 మంది ఎన్నికల డేటా ఎంట్రీ ఆపరేటర్ల (ఈడీఈవో)ను ఆకస్మిక బదిలీ చేశారు. దీనిపై ఈనెల 12వ తేదీన రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి కార్యాలయం నుంచి ఉత్తర్వులు జారీచేశారు. ఆర్డీవో, డిప్యూటీ కలెక్టర్ (ఈఆర్వో) కార్యాలయాల్లో పనిచేస్తున్న వారిని విభజిత జిల్లాలోని వేరొక నియోజకవర్గానికి, తహసీల్దార్, మున్సిపల్ కమిషనరు (ఏఈఆర్వో) కార్యాలయాల్లో ఉన్నవారిని అదే నియోజకవర్గంలోని మండలాలకు సర్దుబాటు చేశారు. ఏడేళ్లుగా ఒకేచోట పనిచేస్తున్న 25 మందిని హఠాత్తుగా బదిలీ చేయడం చర్చనీయాంశం అయ్యింది. దేశంలో ఎన్నికల కమిషన్‌పై ప్రతిపక్ష పార్టీలు చేస్తున్న ఆరోపణల నేపథ్యంలో ఈ ప్రక్రియ జరిగిందా అనే మీమాంశ నెలకొంది. మరోవైపు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్న తాము ఇతర ప్రాంతాలకు వెళ్లి పనిచేయలేని పరిస్థితి ఉందని శుక్రవారం ఈడీఈవోలు కొందరు డీఆర్వో మోహన్‌కుమార్‌ను కలిసి వినతి పత్రం అందజేశారు.

నేటినుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

స్వగ్రామానికి వస్తేనే అందజేత

చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పాత రేషన్‌కార్డుల స్థానే 5,26,326 స్మార్ట్ రేషన్ కార్డులు తహసీల్దార్ కార్యాలయాలకు చేరాయి. శనివారం నుంచి సచివాలయాల ద్వారా లబ్ధిదారులకు బయోమెట్రిక్ వేసిన తర్వాత ఉచితంగా వీటిని అందజేస్తారు.ఈ స్మార్ట్‌కార్డులపై ప్రభుత్వ రాజముద్ర, లబ్ధిదారుడి చిత్రం, క్యూఆర్ కోడ్, కుటుంబ సభ్యులు, రేషన్ దుకాణాల వివరాలు మాత్రమే ఉంటాయి. స్మార్ట్ రేషన్ కార్డులను స్వస్థలానికి వచ్చి వీఆర్వో, డీలర్ సమక్షంలో తీసుకోవాల్సిందేనని డీఎస్వో శంకరన్ తెలిపారు. ఉన్నతాధికారుల మార్గదర్శకాలకు అనుగుణంగా స్మార్ట్‌కార్డుల పంపిణీకి ఏర్పాట్లు చేశామన్నారు.

టౌన్ బ్యాంకు ఛైర్మన్‌గా రమేష్ నాయుడు



చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు కోఆపరేటివ్ టౌన్ బ్యాంకు ఛైర్మన్‌గా కాంద్ర రమేష్ నాయుడు నియమితులయ్యారు. ఆయనతో పాటు డి. బాబు రెడ్డి, టి. సురేష్ బాబు, ఎ. అన్సర్, జి. నరసింహులును సభ్యులుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులిచ్చింది.ప్రభుత్వం నుంచి అందిన ఉత్తర్వు కాపీలను చిత్తూరు డివిజనల్ కోఆపరేటివ్ ఆఫీసర్ వెంకటరమణ శుక్రవారం టౌన్‌బ్యాంకు సీఈవోకు అందజేశారు.బాధ్యతలు స్వీకరించిన రోజు నుంచి ఈ ఏడాది డిసెంబరు 8వ తేది వరకు వీరి పదవీ కాలం కొనసాగుతుంది. ఈ సందర్భంగా ఛైర్మన్ రమేష్ నాయుడు ఆంధ్రజ్యోతితో మాట్లాడుతూ తనకు ఈ పదవి వచ్చేందుకు సహకరించిన టీడీపీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు.ఎమ్మెల్యే జగన్మోహన్‌తో చర్చించి పాలకవర్గ పదవీబాధ్యతలు స్వీకరిస్తామని తెలిపారు.

బోయకొండలో భక్తులపై దాడి

చౌడేపల్లె, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): బోయకొండలో భక్తులపై స్థానికులు దాడి చేసిన సంఘటన శుక్రవారం జరిగింది. బాధితుల కథనం మేరకు ... గంగవరం మండలం గండ్రాజుపల్లెకు చెందిన రెడ్డిప్రసాద్ నలుగురు మిత్రులతో కలిసి అమ్మవారి దర్శనం కోసం వచ్చారు. దర్శనానంతరం బోయకొండలోని కాంతమ్మ అనే మహిళ వద్ద చికెన్, భోజనం చేయించుకున్నారు. మద్యం తాగి భోంచేశారు.కాంతమ్మ బిల్లు రూ.2,500 ఇవ్వాలని అడగడంతో రెడ్డిప్రసాద్ చులకనగా మాట్లాడారని వాగ్వాదం జరిగింది. ఈక్రమంలో అక్కడే ఉన్న బోయకొండకు చెందిన మణికంఠ తదితరులు రెడ్డిప్రసాద్, అతని మిత్రులపై దాడి చేశారు.దాడిలో రెడ్డిప్రసాద్ గాయపడ్డాడు. రెడ్డిప్రసాద్ మిత్రులు చిత్తూరు ఎస్పీ, కలెక్టర్‌కు ఫోన్‌లో సమాచారం అందించి స్థానిక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ నాగేశ్వరరావు ఇరువర్గాలను పిలిపించి విచారించారు.చివరకు రెడ్డిప్రసాద్ మిత్రుడు కాంతమ్మ క్యాటరింగ్ బిల్లు రూ.2500 ఇచ్చేసి వెళ్లారు. ఇటీవల బోయకొండలో తరచూ దాడులు జరుగుతుండడంపై భక్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

వినియోగంలో లేని ఖాతాలను

రీ-కేవైసీ చేయించండి

బ్రాంచ్ మేనేజర్లకు డీసీసీబీ సీఈవో సూచన

చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో పదేళ్ల, అంతకుముందు ప్రారంభించిన సేవింగ్స్, కరెంట్ ఖాతాలు వినియోగంలో లేకుంటే సెప్టెంబరు 30వ తేదీలోగా రీకేవైసీ చేయించాలని బ్రాంచ్ మేనేజర్లకు డీసీసీబీ సీఈవో శంకర్‌బాబు సూచించారు. శుక్రవారం బ్యాంకు ప్రధాన కార్యాలయం నుంచి ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని బీఎంలు, సిబ్బందితో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. జిల్లాలో 1.40 లక్షల ఖాతాదారులుండగా, వీరిలో రీ-ఈకేవైసీ చేసుకోనివారు 18వేల మంది ఉన్నట్లు గుర్తించామన్నారు. రిజర్వు బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆదేశాల మేరకు సెప్టెంబరు ఒకటి నుంచి 30వ తేదీమధ్య శాచురేషన్ క్యాంపెయిన్ జరిపి అన్ని ఖాతాలను యాక్టివేషన్ చేయాలని చెప్పారు. జనరల్ మేనేజర్ లిల్లీ కేథరిన్, డిప్యూటీ జనరల్ మేనేజర్ వెంకటాచలపతి తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన డీఎస్సీ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన

చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మెగా డీఎస్సీ 2025 మెరిట్ అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన శుక్రవారంతో ముగిసింది. స్థానిక మురకంబట్టులోని అపోలో విశ్వవిద్యాలయంలో డీఈవో వరలక్ష్మి, తిరుపతి రోడ్డులోని ముత్తిరేవుల సమీపంలోని శ్రీ వెంకటేశ్వర ఇంజనీరింగ్ కళాశాల (ఎస్వీసెట్)లో తిరుపతి డీఈవో కేవీఎన్ కుమార్ ఆధ్వర్యంలో లైన్ డిపార్టుమెంట్ అధికారులతో కలిసి అభ్యర్థుల ధ్రువీకరణ పత్రాల పరిశీలన ప్రక్రియ కొనసాగింది. ఉమ్మడి చిత్తూరు జిల్లాలో 1,478 పోస్టులు భర్తీ చేయనుండగా, తొలి రోజున 1,200 మంది అభ్యర్థులు ధ్రువీకరణ పత్రాల పరిశీలన చేశారు. గైర్హాజరైనవారితోపాటు మిగిలిన అభ్యర్థులు కలిపి 278 మంది ధ్రువీకరణ పత్రాలను శుక్రవారం పరిశీలిస్తామన్నారు. కాగా, రెండో రోజున పలువురు అభ్యర్థులు గైర్హాజరైనట్లు తెలుస్తోంది. గైర్హాజరు, తప్పుడు ధ్రువీకరణ పత్రాలు సమర్పణ, తదితర కారణాలతో అనర్హులైన వారి స్థానాల్లో మెరిట్ జాబితాలోని తదుపరి అభ్యర్థులకు అవకాశం కల్పించే వీలుంది. ఈ క్రమంలో సోమవారం ప్రక్రియ సంపూర్ణం కానుంది. ఆపై మెరిట్‌తోపాటు రోస్టర్ విధానంలో అభ్యర్థులను ఎంపికచేసి.. తుది జాబితాను రాష్ట్ర పాఠశాల విద్యశాఖ అధికారులు ప్రకటించే వీలుంది. ఈ ప్రక్రియలో విద్యాశాఖతోపాటు రెవెన్యూ, డీఆర్‌డీఏ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ, మెడికల్, పోలీసు శాఖల అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

పీఆర్ ఈఈకి పదోన్నతి

చిత్తూరు సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పంచాయతీరాజ్ (పీఆర్) ఈఈ చంద్రశేఖర్‌రెడ్డికి ఎస్ఈగా పదోన్నతి కల్పిస్తూ ప్రభుత్వం శుక్రవారం జీవో విడుదల చేసింది. ప్రస్తుతం ఈయన చిత్తూరు ఈఈగా ఉంటూ ఇన్‌చార్జి ఎస్ఈగా అదనపు బాధ్యతలు నిర్వహిస్తున్నారు. చిత్తూరు ఈఈ స్థానం ఖాళీ అవడంతో అనంతపురం పీఐయూ విభాగం ఎఫ్ఏసీ ఈఈ నవీన్ కుమార్‌కు ఇన్‌చార్జి బాధ్యతలు అప్పగించారు.

జి.గొల్లపల్లెలో విజృంభించిన అతిసార

40 మందికి అస్వస్థత

తవణంపల్లె, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): తవణంపల్లె మండలంలోని జి.గొల్లపల్లె గ్రామంలో అతిసార వ్యాధి విజృంభించడంతో సుమారు 40 మందికిపైగా అస్వస్థతకు గురయ్యారు. గ్రామంలో జరిగిన ఉత్సవాల్లో పెట్టిన ప్రసాదాలు తినడం వల్ల గురువారం సాయంత్రం నుంచే పలువురికి విరేచనాలు అయినట్లు తెలుస్తోంది. శుక్రవారం ఉదయానికి గ్రామంలో సుమారు 40 మందికిపైగా విరేచనాలతో అస్వస్థతకు గురయ్యారు. సమాచారం అందుకున్న మండల వైద్యాధికారులు ప్రియాంక, మోహనవేలు ఆధ్వర్యంలో వైద్యసిబ్బంది స్థానిక ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేసి చికిత్సలు అందించారు. పరిస్థితి తీవ్రంగా ఉన్న వంశీ, సరసమ్మ, జయమ్మలను అరగొండ అపోలో ఆస్పత్రికి తరలించారు. సక్కుబాయి, శ్యామల, నాగరాజు, జీవరత్నం, పుష్పలను చిత్తూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకెళ్లారు. సమాచారం అందుకున్న చిత్తూరు క్షయవ్యాధి నివారణాధికారి, అదనపు జిల్లా వైద్యాధికారి డాక్టర్ వెంకట ప్రసాద్ వెంటనే జి.గొల్లపల్లెకు చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గ్రామంలో మంచినీటి పథకాల క్లోరినేషన్‌తోపాటు కాల్వలను శుభ్రం చేయించారు. వ్యాధి ప్రబలకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తలపై వైద్య సిబ్బందితో కలిసి గ్రామంలో ఇంటింటికీ వెళ్లి అవగాహన కల్పించారు.



హంద్రీ-నీవా కాలువలో సీఎం చంద్రబాబు జలహారతి ఇచ్చే ప్రాంతంలో ఏర్పాట్లు



నిండుతున్న పరమసముద్రం చెరువు

బాబు భగీరథ ప్రయత్నం ఫలించిన వేళ!

● పరుగులు పెట్టి కుప్పం చేరుకున్న కృష్ణమ్మ

కుప్పం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఎక్కడి శ్రీశైలం.. ఎక్కడి కుప్పం? మధ్యలో 738 కిలోమీటర్ల దూరం. ప్రతిపక్ష వైసీపీ పాలనలో మధ్యలో అయిదేళ్ల నిర్లక్ష్యం. ఈ అయిదేళ్లకు అటు అయిదేళ్లు, ఇటు ఏడాది.. ఆరేళ్ల పాటు సాగిన చంద్రబాబు భగీరథ ప్రయత్నం. హంద్రీ - నీవా బ్రాంచి కాలువ రూపంలో ముఖ్యమంత్రి సంకల్పం సాకారమైంది. కృష్ణమ్మ పరుగులు పెట్టి వచ్చి కరువు నేల కుప్పాన్ని పావనం చేస్తోంది. ఒక్క కుప్పమే కాదు.. హంద్రీ-నీవా సుజల స్రవంతి కాలువ ఒడ్డున నిలబడిన రాయలసీమ మొత్తం పచ్చగా కళకళా చిరునవ్వులు చిందిస్తోంది. అదే కాలువ ఒడ్డున కుప్పం మండలం పరమసముద్రంచెరువుసమీపంలో ముఖ్యమంత్రి చంద్రబాబు శనివారం నాడు జలహారతి ఇవ్వనున్నారు. ఆయనతో కలిసి నియోజకవర్గ ప్రజలందరూ గలగలా ప్రవహిస్తున్న కృష్ణమ్మకు సభక్తికంగా ప్రణమిల్లనున్నారు.

ఉమ్మడి రాష్ట్రంలో 1999 జూలై 9న అప్పటి ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీ-నీవాకు శంకుస్థాపన చేశారు. 2014-2019 మధ్య రూ.4,183 కోట్లు వ్యయం చేసి ప్రాజెక్టు నిర్మాణాన్ని పరుగులు పెట్టించారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ప్రాజెక్టుకు నాటి పాలకులు గ్రహణం పట్టించి, రాయలసీమ మీద కక్షపూరితంగా వ్యవహరించారు. మళ్లీ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక కేవలం 100 రోజుల్లో ప్రధాన కాలువ విస్తరణ, లైనింగ్ పనులు పూర్తిచేసి ప్రధాన కాలువ సామర్థ్యాన్ని 3850 క్యూసెక్కులకు పెంచారు. హంద్రీ-నీవా ప్రధాన కాలువ కర్నూలు జిల్లా నందికొట్కూరు మండలం మల్యాల గ్రామ సమీపంలోని శ్రీశైలం ఆనకట్ట జలాశయంనుంచి ప్రారంభమవుతుంది.పుంగనూరు బ్రాంచి కెనాల్ 207.800వ కిలోమీటరు వద్ద పెద్దపంజాణి మండలం అప్పినపల్లె సమీపంలో కుప్పం బ్రాంచి కాలువ ప్రారంభమై 123 కిలోమీటర్లు ప్రయాణించి చిట్టచివరి గమ్యస్థానమైన కుప్పం మండలం పరమసముద్రం చెరువులో ఈ కాలువ కలుస్తుంది. ఈ కాలువను 215 క్యూసెక్కుల సామర్థ్యంతో, రూ.197 కోట్ల వ్యయంతో నిర్మించారు. గత నెల 17వ తేదీన కర్నూలు జిల్లా మల్యాల ఎత్తిపోతల నుంచి ముఖ్యమంత్రి చంద్రబాబు హంద్రీ-నీవా కాలువలోకి నీటిని విడుదల చేశారు. ఆ నీళ్లు 738 కిలోమీటర్లు ప్రయాణించి ఈనెల 23వ తేదీ అర్ధరాత్రి రామకుప్పం మండలం వర్దికుప్పం వద్ద కుప్పం నియోజకవర్గంలో ప్రవేశించాయి. శాంతిపురం, గుడుపల్లె మండలాల మీదుగా కుప్పం మండలంలోని గమ్యస్థానమైన పరమసముద్రం చెరువుకు ఈనెల 25వ తేదీన కృష్ణా జలాలు చేరుకున్నాయి.వీటితో కుప్పం, పలమనేరు నియోజకవర్గాల్లోని 8 మండలాల పరిధిలో వున్న 110 చెరువులు నింపనున్నారు.తద్వారా 6,300 ఎకరాల భూమికి నీళ్లందనున్నాయి.4.02 లక్షలమందికి తాగునీటి లభ్యత కలగనుంది.

ఐదు మద్యం బార్లకు నేడు లక్కీడ్రా

చిత్తూరు సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): జిల్లాలో కొత్తగా ఏర్పాటు చేయనున్న 11 బార్లకు 20 దరఖాస్తులు వచ్చాయి. వీటిల్లో.. చిత్తూరులో రెండు బార్లకు, గీత కులాలవారికి కేటాయించిన ఒక బార్‌కు, కుప్పం, పుంగనూరులో ఒక్కో బార్‌కు నాలుగు దరఖాస్తుల చొప్పున ఉన్నాయి. ఈ ఐదు బార్లను శనివారం ఉదయం 8 గంటలకు కలెక్టరేట్‌లోని డీఆర్‌డీఏ మీటింగ్ హాల్‌లో కలెక్టర్ సమక్షంలో లాటరీ ద్వారా కేటాయిస్తారు.

చంద్రబాబుకు సాదర స్వాగతం

కుప్పం/శాంతిపురం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ముఖ్యమంత్రి చంద్రబాబు శుక్రవారం సాయంత్రం కుప్పం చేరుకున్నారు. కుప్పం మండలం పరమసముద్రం చెరువు సమీపంలో హంద్రీ- నీవా కాలువకు శనివారం ఆయన జలహారతి ఇవ్వనున్నారు. అక్కడే పైలాన్ ఆవిష్కరించి, బహిరంగ సభలో నియోజకవర్గ ప్రజలనుద్దేశించి ప్రసంగించనున్నారు. ఈ నేపథ్యంలో ఆయన బెంగళూరు నుంచి హెలికాప్టర్ ద్వారా శుక్రవారం సాయంత్రం 6.30 గంటల ప్రాంతంలో శాంతిపురం మండలం తుమ్మిశి వద్ద ఏర్పాటు చేసిన హెలిప్యాడ్‌కు చేరుకున్నారు.సాగునీటి పారుదల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు, ఎంపీ ప్రసాదరావు, ఎమ్మెల్సీ కంచర్ల శ్రీకాంత్, ఎమ్మెల్యేలు అమరనాథరెడ్డి, నాని, జగన్మోహన్, థామస్, కలెక్టర్ సుమిత్ కుమార్‌తోపాటు నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, అధికారులు ఘన స్వాగతం పలికారు. స్వగృహం చేరుకున్న చంద్రబాబు రెస్కో, కుప్పం వ్యవసాయ మార్కెట్టు కమిటీ పాలకమండళ్లు, కడా రాజకీయ సలహా మండళ్లతో సమావేశమయ్యారు. అనంతరం హెచ్ఎన్ఎస్ఎస్,నీటిపారుదల శాఖ అధికారులతో సమావేశమై హంద్రీ-నీవా కాలువ స్థితిగతులపై చర్చించారు.పీకేఎం ఉడా చైర్మన్ బీఆర్.సురేశ్‌బాబు, ఆర్టీసీ వైస్‌చైర్మన్ మునిరత్నం, రెస్కో చైర్మన్ వీజీ.ప్రతాప్, ఏఎంసీ చైర్మన్ జి.మునిరాజు, టీడీపీ మున్సిపల్, మండల అధ్యక్షులు రాజ్‌కుమార్, ప్రేమ్‌కుమార్, విశ్వనాథనాయుడు, ఆనందరెడ్డి, మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, సీఎం వ్యక్తిగత కార్యదర్శి పి.మనోహర్, మాజీ వైస్ ఎంపీపీ ఉదయ్‌కుమార్ పాల్గొన్నారు.



చంద్రబాబుకు ఎమ్మెల్యేలు జగన్మోహన్, నాని తదితరుల స్వాగతం

రక్తదానం చేసి ప్రాణదాతలు కండి



రక్తదాన శిబిరాన్ని ప్రారంభిస్తున్న భాష్యం విశ్వనాథనాయుడు

శాంతిపురం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : ప్రతిఒక్కరూ రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలని మండల టీడీపీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథనాయుడు అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలోని శివాలయం వీధిలోని వినాయక చవితి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో తనుజ రక్త పరీక్ష కేంద్రం వారి సహకారంతో వి.కోట ప్రభుత్వాస్పత్రిలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేశారు. సుమారు 40 మంది యువకులు రక్తం దానం చేశారు. కార్యక్రమంలో డాక్టర్ మురళీ, సింగిల్ విండో చైర్మన్ గోపాల్, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ నాగరాజు, జిల్లా బీసీ సెల్ ఉపాధ్యక్షులు ఈడిగ రమేష్, బాలకృష్ణ, సిబ్బంది సుబ్రహ్మణ్యం, కోకిల, వినాయక చవితి ఉత్సవ కమిటీ యువకులు తదితరులు పాల్గొన్నారు.

సింగిల్ విండో చైర్మన్‌కు ఘన సన్మానం



సింగిల్‌విండో చైర్మన్ గోపాల్‌ను సన్మానిస్తున్న రాజశేఖర్

శాంతిపురం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : శాంతిపురం సింగిల్ విండో చైర్మన్ గోపాల్‌ను ఆంధ్రప్రదేశ్ విద్య, సంక్షేమ మౌలిక సదుపాయాల అభివృద్ధి సంస్థ చైర్మన్ ఎస్ రాజశేఖర్ ఘనంగా సన్మానించారు. శుక్రవారం కుప్పం పార్టీ కార్యాలయంలో ఆయన గోపాల్‌ను మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ రైతులకు సకాలంలో రుణాలు మంజూరు చేసి ఆర్థికంగా అభివృద్ధి పరచాలని గోపాల్‌కు సూచనలు చేశారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు భాష్యం విశ్వనాథనాయుడు, మాజీ ఏఎంసీ వైస్ చైర్మన్ నాగరాజు, ఈడిగ రమేష్, శ్రీనివాసులరెడ్డి, రాజకుమార్, మణి, చిట్టి, కన్నన్ తదితరులు పాల్గొన్నారు.

పలమనేరు కుప్పం/పుంగనూరు

ఆదాయ మార్గాలతో అభివృద్ధి



చౌకదుకాణంలో శుక్రవారం స్మార్టు కార్డును అందజేస్తున్న ఎమ్మెల్యే అమరనాథరెడ్డి

పలమనేరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి) : ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలన్నీ అమలు చేయడంతోపాటు ఆదాయ మార్గాలతో కూటమి ప్రభుత్వం రాష్ట్రాభివృద్ధికి కృషి చేస్తోందని పలమనేరు ఎమ్మెల్యే అమరనాథరెడ్డి పేర్కొన్నారు. శుక్రవారం పలమనేరు భజంత్రీ వీధిలోని చౌకదుకాణంలో లబ్ధిదారులకు ప్రభుత్వం ప్రవేశపెట్టిన స్మార్టు కార్డులను పంపిణీ చేశారు. కార్యక్రమంలో తహసీల్దార్ ఇన్బనాథన్, టీడీపీ నాయకులు ఆర్.వి.బాలాజి, వార్డు సభ్యురాలు సునీత, ఆస్పత్రి అభివృద్ధి కమిటీ చైర్మన్ నాగరాజు, టీడీపీ నాయకులు ఆర్‌బీసీకుట్టి, సింగిల్ విండో అధ్యక్షులు పెద్దబ్బ తదితరులు పాల్గొన్నారు.

కార్యకర్త కుటుంబానికి వైసీపీ నేతల పరామర్శ

నదుం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): కంభంవారిపల్లె పంచాయతీ ఎస్.గాండ్లపల్లెకు చెందిన వైసీపీ కార్యకర్త డేరంగుల చంద్రయ్య(67) శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందారు. వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దిరెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు రెడ్డెప్పరెడ్డి, సర్పంచ్ మహేశ్‌రెడ్డి, జడ్పీటీసీ సోమశేఖరరెడ్డి తదితరులు చంద్రయ్య కుటుంబాన్ని పరామర్శించి రూ.15 వేల ఆర్థికసాయం అందించారు. వైస్ ఎంపీపీలు ధనంజయ రెడ్డి, అమరావతి, పుట్టిరాజు, శివారెడ్డి, అన్నారెడ్డి, సురేశ్ కుమార్ రెడ్డి, మహేశ్, వాసు, శ్రీనివాసులు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

బోయకొండ గంగమ్మకు రాహుకాలాభిషేకాలు



ప్రత్యేకాలంకరణలో బోయకొండ గంగమ్మ

చౌడేపల్లె, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ప్రముఖ పుణ్యక్షేత్రమైన బోయకొండ గంగమ్మ ఆలయంలో శుక్రవారం శాస్త్రోక్తంగా రాహుకాలాభిషేకాలు నిర్వహించారు. అమ్మవారికి ప్రీతి కరమైన రాహుకాలంలో పసుపు, కుంకుమ, గంధం, పంచామృతాలతో అభిషేకాలు చేపట్టారు. అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి భక్తులకు దర్శనం కల్పించారు. శ్రావణ మాస చివరి శుక్రవారం కావడంతో భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. భక్తులు రాహుకాల పూజలో పాల్గొని తీర్థప్రసాదాలు అందుకున్నారు. ఆలయ ఈవో ఏకాంబరం భక్తుల అన్నదానం ఏర్పాట్లు పర్యవేక్షించారు.

విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలి



కళాశాలలో బహుమతులు, ప్రశంసాపత్రాలు అందుకున్న విజేతలు

పలమనేరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): విద్యార్థులు విద్యతోపాటు క్రీడల్లోనూ రాణించాలని పలమనేరు ప్రభుత్వ డిగ్రీకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్.ఎం. వెంకటేశులు అన్నారు. శుక్రవారం పలమనేరులో అంతర్జాతీయ క్రీడాదినోత్సవం సందర్భంగా కళాశాల విద్యార్థులకు క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో పీడీ విక్రమ్‌రాజ్, వైస్ ప్రిన్సిపాల్ షణ్ముగం, అధ్యాపకులు డాక్టర్. నందీశ్వరయ్య, డాక్టర్.బేనజీర్, డాక్టర్ సుబ్బయ్యనాయుడు, వాసు, విద్యార్థులు పాల్గొన్నారు.

బాల్యవివాహాలను నియంత్రించాలి

పుంగనూరు రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): సమాజంలో బాల్యవివాహాలు జరగకుండా నియంత్రించడానికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని జిల్లా ట్రైబల్ వెల్ఫేర్ అధికారి మూర్తి తెలిపారు. శుక్రవారం స్థానిక మేలుపట్ల గిరిజన సంక్షేమ బాలికల పాఠశాలలో బాల్యవివాహాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. పాఠశాలల్లో చదివే పిల్లలకు తల్లిదండ్రులు బాల్యవివాహాలు చేయడం నేరమని, చిన్నవయస్సులో గర్భం దాలిస్తే అనారోగ్యం సమస్యలు వస్తాయని వివరించారు. సమావేశంలో సీడీపీవో రాజేశ్వరి, వైద్యాధికారి రంజిత, ఎంఈవో రెడ్డెన్న శెట్టి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణనాథుడి నిమజ్జనం



బైరెడ్డిపల్లె: తీర్థంలో వినాయక విగ్రహ ఊరేగింపు



రొంపిచెర్ల : చెంచమరెడ్డిగారిపల్లెలో వినాయకుడిని నిమజ్జనానికి తీసుకెళ్తున్న గ్రామస్తులు



సోమలలో నిమజ్జనానికి వెళుతున్న వినాయకుడు

బైరెడ్డిపల్లె, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): మండలంలోని తీర్థం గ్రామంలో శుక్రవారం వినాయక నిమజ్జన కార్యక్రమం కోలాహలంగా జరిగింది. స్వామివారికి పూజలు నిర్వహించి ఘనంగా ఊరేగించారు. అనంతరం గ్రామ సమీపంలోని చెరువులో నిమజ్జనం చేశారు. టీడీపీ నాయకులు గోవిందస్వామి, రమేష్, శ్రీనివాసమూర్తి, విశ్వనాథ్ ఏర్పాట్లను పర్యవేక్షించారు.

● **రొంపిచెర్ల:** మండలంలోని చెంచమరెడ్డిగానిపల్లెలో వినాయకుడి నిమజ్జన కార్యక్రమం కోలాహలంగా నిర్వహించారు. శుక్రవారం వినాయకుడి మండపం వద్ద పూజలు నిర్వహించారు. అన్నదానం చేపట్టారు.

● **సోమల :** సోమల మండలంలో వినాయక చవితి ఉత్సవాల్లో భాగంగా శుక్రవారం పలు చోట్ల వినాయక ప్రతిమలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. సోమల బస్టాండులో ప్రతిమను పురవీధుల్లో ఊరేగించారు. ఉట్లోత్సవం జరుపుకున్నారు. ఈ నేపథ్యంలోనే స్వామివారి బొడ్డులోని కాయిన్‌ను రూ.25,101లకు విష్ణువర్ధన్, లడ్డూను రూ. 21,500లకు అజీమ్, స్వామి వారికి అలంకరించిన వస్త్రాలను రూ.7,116లకు పొదలకుంటపల్లెకు చెందిన పవన్ వేలంలో దక్కించుకున్నారు. అలాగే సోమల శెట్టివారివీధిలో ఏర్పాటు చేసిన విగ్రహం వద్ద ఆటల పోటీలు నిర్వహించి బహుమతులు అందజేశారు.



వి.కోట పట్టణంలో నిమజ్జనానికి తరలుతున్న వినాయక విగ్రహాలు



వి.కోటలో వినాయకుడికి రంగులు, పుష్పాలతో స్వాగతం

‘తెలుగు వెలుగులను విస్తరింపజేద్దాం’



గిడుగు రామ్మూర్తికి అంజలి ఘటిస్తున్న బీసీఎన్ తదితరులు



శాంతిపురం: పరమహంస యోగానంద విద్యాలయంలో ...

కుప్పం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): తెలుగు వెలుగులను నలుదిశలా విస్తరింపజేయడానికి తెలుగు వారందరూ పాటుపడాలని బీసీఎన్ విద్యాసంస్థల చైర్మన్ బీసీ.నాగరాజ్ అన్నారు. కుప్పం ఇంజనీరింగ్ కళాశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. గిడుగు రామ్మూర్తి జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన ఈ దినోత్సవంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో బీసీఎన్ మాట్లాడుతూ దేశభాషలందు తెలుగు లెస్స అన్న శ్రీకృష్ణదేవరాయలు స్ఫూర్తిగా ప్రతిఒక్కరూ తెలుగు భాషా వ్యాప్తికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఎస్.సుధాకర్‌బాబు, వైస్ ప్రిన్సిపాల్ ఎస్.బాస్కరన్, ఆర్ అండ్ డి డైరెక్టర్ కోదండరామయ్య, హ్యూమానిటీస్ అండ్ సైన్సెస్ విభాగాధిపతి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ జె.మాధవన్, ఎన్ఎస్ఎస్ కో ఆర్డినేటర్ గంగాధరం, విభాగాధిపతులు, అధ్యాపకులు, పీఆర్వో ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. అలాగే కుప్పం పురపాలక సంఘం సామగుట్టపల్లె ప్రాథమిక పాఠశాలలో సైతం తెలుగు భాషా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. తెలుగు భాషా ప్రాముఖ్యతపై విద్యార్థులు వ్యాస రచన, వక్తృత్వ పోటీలు నిర్వహించి బహుమతులు అందించారు.

● **శాంతిపురం:** మండల పరిధిలోని కూతేగానిపల్లె పరమహంస యోగానంద విద్యాలయంలో శుక్రవారం తెలుగు భాషా, జాతీయ క్రీడా దినోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. పాఠశాల ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో తెలుగుకు ఉన్న గొప్పతనం గురించి విద్యార్థులకు తెలిపారు. మాతృ భాషను ప్రతిఒక్కరూ ప్రేమించాలన్నారు. కార్యక్రమంలో కోటేశ్వరరావు, ఆదినారాయణ, ప్రతాప్, విశ్వనాథ్, సంతోష్ ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

● **రొంపిచెర్ల:** బొమ్మయ్యగారిపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం గిడుగు రామ్మూర్తి జయంతిని జరుపుకున్నారు. ఎంఈవో శ్రీనివాసులు, హెచ్ఎం చిన్నయ్య, ఉపాధ్యాయులు ఆఫీజుల్లా, గుర్రప్ప, కళావతి, జాఫర్‌బాషా, స్వర్ణలత, సంపూర్ణ ప్రకాష్ పాల్గొన్నారు.

● **బైరెడ్డిపల్లె:** మండలంలోని పెద్దచెల్లారగుంట జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం తెలుగు భాషా దినోత్సవం, జాతీయ క్రీడా దినోత్సవాలను ఘనంగా జరుపుకున్నారు. ఎంపీడీవో రాజేంద్రబాలాజీ మాట్లాడుతూ విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలన్నారు. కార్యక్రమంలో సర్పంచ్ నారాయణరెడ్డి, ఎస్ఎంసీ చైర్మన్ గంగరాజు, హెచ్ఎం రవికుమార్, గ్రామకార్యదర్శి గణేష్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అలాగే కమ్మనపల్లె కస్తూర్బా పాఠశాలలో ఘనంగా నిర్వహించారు.

● **పుంగనూరు రూరల్:** పుంగనూరు మండలం గూడూరుపల్లె జడ్పీ హైస్కూల్ లో శుక్రవారం గిడుగు రామ్మూర్తి జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పాఠశాల కమిటీ చైర్మన్ రమణ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. అలాగే శుభారాం ప్రభుత్వ డిగ్రీ కాలేజీ ఆవరణలో ఆయన జయంతిని నిర్వహించారు. ప్రిన్సిపాల్ శ్రీనివాసులు, అధ్యాపకులు సోమరాజ్ నివాళులర్పించారు.

నేడు పుంగనూరు మున్సిపల్ సమావేశం

పుంగనూరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పుంగనూరు మున్సిపల్ సాధారణ సర్వసభ్య సమావేశం శనివారం నిర్వహించనున్నట్లు మున్సిపల్ చైర్మన్ అలీంబాషా తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ శనివారం మధ్యాహ్నం 3 గంటలకు కౌన్సిల్‌హాల్‌లో జరిగే సమావేశంలో పట్టణ అభివృద్ధిపై చర్చించనున్నట్లు పేర్కొన్నారు. మున్సిపల్ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు హాజరు కావాలని కోరారు.

సహకార బ్యాంకుతో రైతులకు విరివిగా రుణాలు



సమావేశంలో మాట్లాడుతున్న సింగిల్‌విండో చైర్మన్ రమణ

పుంగనూరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): వ్యవసాయ సహకార బ్యాంకుల నుంచి రైతులకు విరివిగా రుణాలు అందిస్తూ వారి అభివృద్ధికి కృషిచేస్తున్నట్లు పుంగనూరు సింగిల్‌విండో చైర్మన్ వగడాల రమణ తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా సహకార కేంద్ర బ్యాంకు ఖాతాదారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రైతులకు ఇంటి తనఖాపై రూ. 3 లక్షల నుంచి రూ.5 లక్షల వరకు రుణాలు ఇస్తున్నామన్నారు. సెంట్రల్ బ్యాంక్ మేనేజర్ రాధారాణి, సీఈవో వెంకట్రాముడు, శ్రీకాంత్, సింగిల్‌విండో డైరెక్టర్లు వెంకటరమణ, శ్రీనాథ్‌రెడ్డి పాల్గొన్నారు.

మదనపల్లె జిల్లాకు శ్రీకృష్ణదేవరాయలు పేరు పెట్టాలి

పుంగనూరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం జిల్లాల విభజనలో భాగంగా ఏర్పాటు కానున్న మదనపల్లె జిల్లాకు శ్రీకృష్ణదేవరాయలు పేరును పెట్టాలని రాయల్ పీపుల్స్ ఫ్రంట్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శి రెడ్డిశేఖర్ రాయల్, మధుసూదన్‌రాయల్ డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక బీఎంఎస్ క్లబ్ ఆవరణలో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ పుంగనూరు, పీలేరు, తంబళ్లపల్లె, మదనపల్లె నియోజకవర్గాల్లో అధిక సంఖ్యలో బలిజ కులస్తులు ఉండటంతో ప్రభుత్వం మదనపల్లె జిల్లాకు శ్రీకృష్ణదేవరాయల పేరు పెట్టాలని కోరారు. సంఘ నాయకులు మునిరత్నం, ఆంజనేయకుమార్, గణేష్, త్యాగరాజు, ప్రభాకర్, భాస్కర్ పాల్గొన్నారు.

ప్రతి మహిళా పారిశ్రామికవేత్త కావాలి

● సీఎం చంద్రబాబు లక్ష్యమదే: ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్



సమావేశంలో ప్రసంగిస్తున్న థామస్

శ్రీరంగరాజపురం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ప్రతి మహిళా పారిశ్రామికవేత్త కావాలన్నదే ముఖ్యమంత్రి చంద్రబాబు లక్ష్యమని ప్రభుత్వ విప్ డాక్టర్ థామస్ తెలిపారు. శుక్రవారం పుల్లూరు క్రాస్‌రోడ్డులోని ఓ కల్యాణ మండపంలో స్త్రీ శక్తి విజయోత్సవ సభలో ఆయన ముఖ్య అతిథిగా ప్రసంగించారు. ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ హామీని కూటమి ప్రభుత్వం నెరవేర్చిందన్నారు. చంద్రబాబు పాలనలోనే రాష్ట్రం సుభిక్షంగా ఉంటుందని స్పష్టం చేశారు. తెలుగు మహిళ జిల్లా అధ్యక్షురాలు అరుణ, టీడీపీ మండల అధ్యక్షుడు గంధమనేని జయశంకర్ నాయుడు, నాయకులు గంధమనేని రాజశేఖర్‌నాయుడు, నిరంజన్‌రెడ్డి, కృష్ణమ నాయుడు, శ్రీధర్‌యాదవ్, ఎన్.కుమార్, రుద్రయ్యనాయుడు, పుల్లూరుబాబు, బల్లా వెంకటేష్, సోమేశ్వర్‌రెడ్డి, మణి, మహిళ నాయకులు లోకమ్మ, భువనమ్మ, గంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

బాల్య వివాహాలను నియంత్రిద్దాం: ఆర్డీవో

నగరి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): బాల్య వివాహాలను నియంత్రిద్దామని నగరి ఆర్డీవో అనుపమ పిలుపునిచ్చారు. ఎంపీడీవో కార్యాలయ ఆవరణలోని డ్వాక్రా మహిళా సమావేశపు గదిలో జరిగిన డివిజన్‌స్థాయి ఒకరోజు శిక్షణ కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా ప్రసంగించారు. బాలల చట్టాలపై అంగన్‌వాడీ కార్యకర్తలకు తెలియజేశారు. లీగల్ ఆఫీసర్ వెంకటేశులు, జిల్లా అధికారులు శివశంకర్, రాధారాణి, నాగమణి, జయరాముడు, ఎంపీడీవో కృష్ణయ్య, నగరి, నింద్ర, విజయపురం అంగన్‌వాడీ కార్యకర్తలు, స్థానిక అధికారులు పాల్గొన్నారు.

విద్యార్థినికి అభినందన



చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ అవార్డుకు రుక్మిణి క్రిష్ణస్వామి విద్యాలయ జూనియర్ కళాశాల విద్యార్థిని వి.ఉదయశ్రీ ఎంపికైనట్లు కరస్పాండెంట్ బద్రినారాయణ, ప్రిన్సిపాల్ రమేష్‌బాబు తెలిపారు. ఇంటర్‌లో ఎంపీసీ గ్రూపులో వెయ్యికి 978 మార్కులు సాధించి జాతీయ స్థాయిలో మొదటి స్థానం పొందినట్లు చెప్పారు. సెప్టెంబరు రెండో తేదీన ఢిల్లీలో జరిగే కార్యక్రమంలో రూ.60వేల ప్రతిభ అవార్డును ఈ విద్యార్థిని అందుకోనున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఉదయశ్రీని శుక్రవారం అధ్యాపకులతో కలిసి అభినందించారు.

'గ్రూప్ ఇన్సూరెన్స్' అమలు చేయండి

● డీసీసీబీ సీఈవోకు మాజీ ఉద్యోగుల వినతి

చిత్తూరు కలెక్టరేట్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): తమకు గ్రూప్ ఇన్సూరెన్స్ పథకం అమలు చేయాలని డీసీసీబీ మాజీ ఉద్యోగులు విన్నవించారు. ఈ మేరకు బ్యాంకు ప్రధాన కార్యాలయంలో శుక్రవారం సీఈవో శంకర్‌బాబును బ్యాంకు రిటైర్డ్ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు సి.వెంకటరమణారెడ్డి, అధ్యక్షుడు ఎస్.శివశంకర్ రెడ్డి, కార్యదర్శి ఎం.శివశంకర్‌లు కలసి వినతిపత్రం అందజేశారు. వారు మాట్లాడుతూ.. విశ్రాంత ఉద్యోగికి మెడికల్ ఎయిడ్‌గా ఏడాదికి రూ.5వేలను, మరణిస్తే అంత్యక్రియల ఖర్చులకు రూ.10వేలను వారి కుటుంబానికి ఇవ్వాలన్నారు. చైర్మన్‌తో మాట్లాడి నిర్ణయం తీసుకుంటామని సీఈవో వారికి హామీ ఇచ్చారు.

సీఎం సహాయనిధి చెక్కుల పంపిణీ



చెక్కులు అందుకున్న బాధితులతో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్

చిత్తూరు సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స పొందిన బాధితులకు సీఎం సహాయనిధి చెక్కులను ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ పంపిణీ చేశారు. శుక్రవారం లక్ష్మీనగర్ కాలనీలోని తన కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని 25మందికి రూ.37.28 లక్షల చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు సీఎం చంద్రబాబుకు, ఎమ్మెల్యేకు ధన్యవాదాలు తెలిపారు. నేతలు వెంకటేష్ యాదవ్, మోహన్‌రాజ్, శంకర్, మంజూస్, శివ, శామ్, ప్రతిభ, నాగలక్ష్మి, గోపాల్, రవి నాయుడు, ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

'గిరి బలిజ' జీవోను రద్దు చేయాలి

నగరి/విజయపురం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): 'గిరి బలిజ' జీవోను వెంటనే రద్దు చేయాలంటూ నగరి నియోజకవర్గ కాపుసంఘం అధ్యక్షుడు ఎంపీ బాబు అధ్యక్షతన ఆర్డీవో కార్యాలయంలో సూపరింటెండెంట్ శివశంకర్‌కు శుక్రవారం వినతిపత్రం అందించారు. దొమ్మరి కులాన్ని గిరిబలిజగా మారుస్తూ జీవో విడుదల తగదని పేర్కొన్నారు. గోపీరాయల్, శేఖర్, మణికంఠ, కదిరివేల్, మల్లికార్జున పాల్గొన్నారు. అలాగే విజయపురంలోనూ 'గిరి బలిజ' జీవోను రద్దు చేయాలని బలిజ సంఘం నేతలు శుక్రవారం తహసీల్దార్ కార్యాలయంలో వినతిపత్రం అందించారు. కాపు సంఘం నేతలు గోపి, శ్రీరామ్‌గోపి, కన్నయ్య, కుప్పయ్య, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

చిత్తూరు

జీడీ నెల్లూరు/పూతలపట్టు/నగరి

అవినీతి, అసత్యాలే వైసీపీ పునాదులు: టీడీపీ

చిత్తూరు సిటీ, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): అవినీతి, అసత్యాల పునాదులపై పుట్టింది వైసీపీ అని టీడీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి సురేంద్ర కుమార్ విమర్శించారు. శుక్రవారం జిల్లా టీడీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎం జగన్‌తోపాటు కొందరు వైసీపీ నేతలు, వైసీపీ మీడియా, అనుబంధ మీడియాలు ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ పథకాలపై అసత్య ప్రచారాలు చేస్తున్నారని మండిపడ్డారు. పింఛన్లు తొలగించారని తప్పుడు ప్రచారాలు చేస్తూ లబ్ధిదారులను ఆందోళనకు గురిచేస్తున్నారని చెప్పారు. సీఎం చంద్రబాబు పాలనలో అర్హులందరికీ పింఛను అందుతుందని స్పష్టం చేశారు. అనర్హులను గుర్తించడానికే సదరం సర్టిఫికెట్లను ప్రభుత్వం పరిశీలిస్తోందని తెలిపారు. నేతలు వెంకటేష్ యాదవ్, యువరాజులునాయుడు పాల్గొన్నారు.

టీడీపీ నేతకు మాతృవియోగం

గంగాధరనెల్లూరు, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పెద్దకాల్వ పంచాయతీ ఎల్లమరాజుపల్లెకు చెందిన టీడీపీ వాణిజ్య విభాగం మండల అధ్యక్షుడు, యూనిట్ ఇన్‌చార్జి సురేంద్రరెడ్డికి తల్లి సుశీలమ్మ అనారోగ్యంతో గురువారం రాత్రి మరణించారు. శుక్రవారం ఆమె మృతదేహానికి పలువురు టీడీపీ నేతలు పూలమాల వేసి, నివాళి అర్పించారు. వీరిలో.. దేవపత్ని ధనంజయనాయుడు, రాంబాబు రెడ్డి, దేవసుందరం, కేతినేని లోకేష్‌నాయుడు, నీది, అశోక్‌నాయుడు, సుధాకర్‌నాయుడు, దేవపత్ని కిరణ్‌నాయుడు, శేఖర్, గోపి తదితరులున్నారు.

అందరూ కలిసి వస్తే అభివృద్ధి వేగవంతం

నగరపాలక సంస్థ కౌన్సిల్ సమావేశంలో ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్



కార్పొరేటర్లను ఉద్దేశించి ప్రసంగిస్తున్న మేయర్ అముద, ఎమ్మెల్యే జగన్మోహన్

చిత్తూరు అర్బన్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): రాజకీయాలు పక్కన పెట్టి అందరూ కలిసి వస్తే చిత్తూరు అభివృద్ధిని మరింత వేగవంతం చేయవచ్చని ఎమ్మెల్యే గురజాల జగన్మోహన్ చెప్పారు. నగరపాలక సంస్థ కౌన్సిల్ అత్యవసర సమావేశం శుక్రవారం మేయర్ అముద అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా పలు అజెండా, టేబుల్ అజెండా అంశాలను ఆమోదించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.. నగరాన్ని అభివృద్ధి చేయాలని రాజకీయాల్లోకి వచ్చానని, అదే చేస్తున్నట్లు చెప్పారు. ఎన్ని ఆటంకాలు, విమర్శలు వచ్చినా రోడ్ల విస్తరణ, ఇతర అభివృద్ధి పనులను పూర్తి చేస్తానన్నారు. ఇద్దరు డిప్యూటీ మేయర్ల ఆధ్వర్యంలో ఆయా ప్రాంతాల కార్పొరేటర్లు కమిటీగా ఏర్పడి భవన యజమానులకు అవగాహన కల్పించి రోడ్ల విస్తరణ పనులను వేగవంతం చేయాలని కోరారు. నీవానదికి సంబంధించి కల్వర్టులు, బ్రిడ్జిల నిర్మాణానికి రూ.130 కోట్లతో ప్రభుత్వానికి నివేదికలు పంపామన్నారు. సాంబయ్యకండ్రిగ వై జంక్షన్ నుంచి కట్టమంచి రోడ్డును అభివృద్ధి చేయడానికి చర్యలు చేపట్టినట్లు వివరించారు. మేయర్ మాట్లాడుతూ.. నగరాభివృద్ధికి అందరూ సహకరించాలని కోరారు. డిప్యూటీ మేయర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ.. నగరంలో ఎమ్మెల్యే చేపడుతున్న అభివృద్ధి పనులకు తమ మద్దతు ఉంటుందన్నారు. సభ్యులు స్థానికంగా నెలకొన్న సమస్యలను మేయర్, ఎమ్మెల్యే దృష్టికి తీసుకొచ్చారు. సభ్యులు లేవనెత్తిన సమస్యలకు కమిషనర్ నరసింహ ప్రసాద్ వివరణ ఇచ్చారు. ఈ సమావేశంలో డిప్యూటీ మేయర్ రాజేష్‌కుమార్‌రెడ్డి, అసిస్టెంట్‌కమిషనర్ ప్రసాద్, ఎంఈ వెంకట్రామిరెడ్డి, ఏసీపీ నాగేంద్ర, కార్పొరేటర్లు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఆమోదించిన అంశాలివే..

● కమ్మవారి అభ్యుదయ సేవా సంఘం విన్నపం మేరకు ఎంఆర్ఎస్ కూడలిలోని ఉద్యానవనంలో మాజీ సీఎం మునస్వామి నాయుడు విగ్రహ ఏర్పాటు. ● 15వ ఆర్థిక సంఘం రెండో విడత ద్వారా విడుదలైన రూ.2.74 కోట్ల అన్‌టైడ్ నిధులతో సాంబయ్యకండ్రిగ నుంచి కట్టమంచి వైజంక్షన్ బైపాస్ రోడ్డు, మురుగానిపల్లె నుంచి మైదా ఫ్యాక్టరీవరకు బీటీ రోడ్డు నిర్మాణం, రూ.4.12 కోట్ల అన్‌టైడ్ నిధులతో నీటి సరఫరా, వెట్ వేస్ట్ మేనేజ్‌మెంట్ తదితర అభివృద్ధి పనులు చేయడం. ● ఘన వ్యర్థాల నిర్వహణ నిబంధనల ప్రకారం నగరంలో పారిశుధ్య నిర్వహణ, నీటి సరఫరా, వీధి దీపాలు, పారిశుధ్య నిర్వహణ కోసం వర్క్ బేసిస్ విధానంపై 87 మంది సిబ్బంది నియామకం. ● ప్రస్తుతం నగరపాలక పరిధిలో మంజూరైన 405 పోస్టుల కొనసాగింపు. నిరుపయోగంగా ఉన్న 25 పోస్టుల్ని ప్రభుత్వానికి అప్పగిస్తూ.. ఆస్థానంలో ఆర్థిక ప్రభావం లేని 41పోస్టుల్ని మంజూరు కోరుతూ ప్రభుత్వానికి నివేదిక. ● జైన్‌సంఘం భవనానికి ఆస్తి పన్ను మినహాయింపు. ● నగరపాలక సంస్థకు చెందిన వాణిజ్య దుకాణాలకు 33 శాతం అద్దె పెంచుతూ పాత యజమానులకు రెన్యువల్ చేయించడం. ● కాజూరు చెరువు పూడికతీత, విస్తరణ పనుల కోసం రూ.79 లక్షల వ్యయం. ●ఇరువారంలోని సర్వేనెంబరు 515-6లోని 0.60 సెంట్ల భూమిని ఎంప్లాయిస్ స్టేట్ ఇన్సూరెన్స్ ఆమోదం పొందిన నూతన ఆస్పత్రి భవన నిర్మాణానికి కేటాయింపు.



ఉదయం వరసిద్ధుడి గ్రామోత్సవం, రాత్రి స్వామి, అమ్మవార్ల ఉత్సవర్లను తీసుకొస్తున్న ఈవో పెంచలకిషోర్, ఉభయదారులు



ఆస్థాన మండపంలో కళాకారుల నృత్యం

ఆకట్టుకున్న 'సీతారాముల కల్యాణం'

ఐరాల(కాణిపాకం), ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): స్వయంభు కాణిపాక వరసిద్ధుడి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆలయ ఆస్థాన మండపంలో నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. సీతారాముల కల్యాణం పౌరాణికనాటకం ఆహుతులను ఆకట్టుకుంది.



సీతారాముల కల్యాణం పౌరాణిక నాటకంలోని ఓ సన్నివేశం

మూడు టన్నుల కూరగాయల వితరణ: వరసిద్ధుడి ఆలయం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమానికి హైదరాబాద్‌కు చెందిన సుబ్రహ్మణ్యం, సంధ్యారాణి మూడు టన్నుల కూరగాయలను శుక్రవారం విరాళంగా అందించారు. దాతలకు ఈవో పెంచలకిషోర్ స్వామి దర్శన ఏర్పాట్లను చేశారు. ఆలయ ప్రధాన అర్చకుడు సోమశేఖర్‌గురుకుల్, అన్నదాన కేంద్రం ఇన్‌చార్జి తిరుమలగిరి పాల్గొన్నారు. కాగా, : కాణిపాక వరసిద్ధుడిని తమిళనాడు అడిషినల్ డీజీపీ బాలనాగదేవి శుక్రవారం సాయంత్రం దర్శించుకున్నారు. ఏఈవో రవీంద్రబాబు దర్శన ఏర్పాట్లు చేశారు.

వైభవంగా ఆది దంపతుల కల్యాణం



75 దొడ్డిపల్లెలో ఆది దంపతులకు హారతి ఇస్తున్న అర్చకుడు - మిట్టూరులోని గణేశుడి ప్రతిమను నిమజ్జనానికి తరలిస్తున్న నిర్వాహకులు

చిత్తూరు కల్చరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): నగరంలోని 75 దొడ్డిపల్లె ఏర్పాటు చేసిన 40 అడుగుల భారీ వినాయక ప్రతిమ వద్ద శుక్రవారం సాయంత్రం పార్వతీ పరమేశ్వరుల కల్యాణోత్సవాన్ని వైభవంగా నిర్వహించారు. ఇక మిట్టూరులో ఏర్పాటు చేసిన సిద్ధి బుద్ధి సమేత వినాయక ప్రతిమను రాత్రి ఊరేగింపుగా తీసుకెళ్లి గిరింపేట చెరువులో నిమజ్జనం చేశారు.

నిమజ్జనానికి తరలిన గణేశుడి ప్రతిమలు



నగరి, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): నగరి పట్టణంలోని పెరుమాళ్ గుడి వీధిలో, బస్టాండులో ఏర్పాటు చేసిన గణేశుడి ప్రతిమలను ఊరేగింపుగా తీసుకెళ్లి నిమజ్జనం చేశారు. బస్టాండులో వినాయక విగ్రహం వద్ద జరిగిన లడ్డు వేలంలో సీఎం భాస్కర్ వరుసగా నాల్గవసారి రూ.11600లకు దక్కించుకున్నారు.

వినాయకుడికి పూజలు



బంగారుపాళ్యం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): ఓటీకే వీధిలో ఏర్పాటు చేసిన వినాయకుడికి శుక్రవారం పూజలు చేశారు. ఈ పూజల్లో జడ్పీ మాజీ చైర్మన్ ఎంబీ కుమార్ రాజా, మాజీ వైస్ ఎంపీపీ హిమాకర్ రాజా, సర్పంచు ఉమాదేవి క్రిష్ణమూర్తి, వైస్ సర్పంచు కామరాజు, ప్రతాప్‌సేన్, మాజీ వాలీబాల్ క్రీడాకారుడు మురారి, దిలీప్, సినిమా ప్రసాద్ పాల్గొన్నారు. అనంతరం బంగారుపాళ్యం జగదాంబ జ్యువెలరీ యజమాని మధు తన కుటుంబీకులతో కలిసి భక్తులకు అన్నదానం చేశారు.

రూ.75వేలు పలికిన బొజ్జ గణపయ్య లడ్డు

పాలసముద్రం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): పాలసముద్రంలో వినాయకుడి ప్రతిమ వద్ద ఏర్పాటు చేసిన లడ్డూ వేలం నిర్వహించగా రూ.75 వేలకు సతీష్ దక్కించుకున్నారు. అలాగే మణిపురంలోని లడ్డును రూ.8100కు బాలు దక్కించుకున్నారు. అనంతరం లడ్డూ ప్రసాదాన్ని వారు భక్తులకు పంచిపెట్టారు. గణేశుడి ప్రతిమలను ఆయా గ్రామాల్లోని చెరువుల్లో నిమజ్జనం చేశారు.

అంబులెన్స్ ఢీకొని హైవే కూలీ దుర్మరణం



ప్రమీల (ఫైల్ ఫొటో)

ఐరాల(కాణిపాకం), ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): అంబులెన్స్ ఢీకొట్టడంతో ఓ హైవే కూలీ దుర్మరణం చెందారు. ఎస్ఐ నరసింహులు తెలిపిన వివరాల మేరకు.. తిరువణంపల్లె ఎస్సీ కాలనీకి చెందిన ప్రమీల(40) చిగరపల్లె వద్ద ఉన్న హైవేపై పనుల్లో భాగంగా కోన్లను దించుతున్నారు. ఆ సమయంలో తిరుపతి నుంచి బెంగళూరుకు వెళుతున్న బాలాజి అంబులెన్స్ ప్రమాదవశాత్తూ ఢీకొట్టింది. అలాగే కోన్లు తీసుకొచ్చిన వ్యానును, అక్కడ పనిచేస్తున్న ఇంద్రాణిని కూడా ఢీకొంది. ఈ ప్రమాదంలో ప్రమీల శరీరం నుజ్జునుజ్జయి అక్కడికక్కడే మృతి చెందింది. అంబులెన్స్ డ్రైవర్ మాధవ్‌కు, ఇంద్రాణికి గాయాలవడంతో వారిద్దరినీ చికిత్స నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ప్రమీల భర్త విజయ్‌కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వాస్పత్రికి తరలించామన్నారు.

టౌన్‌బ్యాంకు చైర్మన్‌కు సన్మానం



చిత్తూరు రూరల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): చిత్తూరు టౌన్ బ్యాంకు చైర్మన్‌గా నియమితులైన కాంద్రా రమేష్‌నాయుడిని ఆ బ్యాంకు అధికారులు, సిబ్బంది శుక్రవారం అభినందించారు. చిత్తూరు రూరల్ మండలంలోని చెర్లోపల్లెలోని నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో బ్యాంకు అధికారులు, సిబ్బంది సుమతి, రమేష్, రుఖ్మంద రెడ్డి, సత్య తదితరులు పాల్గొన్నారు. రమేష్ నాయుడు మాట్లాడుతూ.. తనకీ అవకాశం కల్పించిన ఎమ్మెల్యే జగన్మోహన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

తెలుగుదనం ఉట్టిపడేలా..!

వెదురుకుప్పం, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): కార్వేటినగరం మండలం డీఎంపురం జడ్పీ ఉన్నత పాఠశాలలో తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదనం ఉట్టిపడేలా అష్ట దిగ్గజ కవులు, శ్రీకృష్ణదేవరాయల వేషధారణతో విద్యార్థులు సందడి చేశారు. తెలుగు వర్ణమాల కిరీటధారణతో అంజలి అనే విద్యార్థిని ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. అలాగే జాతీయ క్రీడా దినోత్సవాన్ని కూడా నిర్వహించారు. హెచ్ఎం నాదమునిరెడ్డి, తెలుగు ఉపాధ్యాయురాలు కలైవాణి, వ్యాయామ ఉపాధ్యాయుడు కిషోర్‌కుమార్, పాఠశాల యాజమాన్య కమిటీ చైర్మన్ త్యాగరాజు, ఉపాధ్యాయులు సరస్వతి, మాలతి, ఢిల్లీబాబు, రాములు, రంజిత్‌కుమార్, పాల్గొన్నారు.



కవుల వేషధారణలో విద్యార్థులు, తెలుగు వర్ణమాల కిరీటంతో విద్యార్థిని

విద్యాసంస్థల్లో తెలుగు భాషా దినోత్సవం

చిత్తూరు సెంట్రల్, ఆగస్టు 29 (ఆంధ్రజ్యోతి): సుందరరాజపురంలోని విజయం పాఠశాలలో విద్యాసంస్థల అకడమిక్ డైరెక్టర్ శైలజామూర్తి ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం ఘనంగా నిర్వహించారు. తొమ్మిదో తరగతి విద్యార్థులు నిర్వహించిన అష్టావధానం ఆకట్టుకుంది. హెచ్ఎం శ్రీదేవి, విద్యార్థులు పాల్గొన్నారు. ● బృందావన్ సీనియర్ సెకండరీ పాఠశాలలో కరస్పాండెంట్ శైలజకుమారి, డైరెక్టర్ ప్రియతేజ ఆధ్వర్యంలో తెలుగుభాషా దినోత్సవం నిర్వహించారు. తెలుగు భాషా గొప్పదనంపై విద్యార్థులు ఉపన్యాసాలు చేశారు. సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

యాదమరి: కె.గొల్లపల్లె హైస్కూల్ ప్లస్‌లో జరిగిన వేడుకల్లో ఇన్‌చార్జి హెడ్‌మాస్టర్ జె.భాస్కర్ రెడ్డి, ఉపాధ్యాయులు కనకాచారి, మదన్‌మోహన్ దామోదర్ రెడ్డి, మధుసూదన్, సుల్తాన్, సుధాకర్, అరుణ, నాగభూషణం, మంజులత, రంగనాథం, రమాదేవి, భారతి, అక్తర్, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలసముద్రం: ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జరిగిన వేడుకల్లో హెచ్ఎం మీనాక్షి, తెలుగు పండిట్ జనార్దన్, ఉపాధ్యాయులు ధనరాజ్, అన్బరసన్, లక్ష్మి పాల్గొన్నారు.

పెనుమూరు: ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగిన వేడుకల్లో ప్రిన్సిపాల్ బాలసుబ్రహ్మణ్యం రాజు, తెలుగు అధ్యాపకురాలు మనోహరి, విద్యార్థులు పాల్గొన్నారు.

నగరి: ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ వేణుగోపాల్ అధ్యక్షతన, తడుకుపేట ఉన్నత పాఠశాలలో హెచ్ఎం రవి, పీసీఎన్ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ వెంకటాచలపతి ఆధ్వర్యంలో వేడుకలు జరిగాయి.



తెలుగు కవుల వేషధారణలోని బృందావన్ విద్యార్థులతో యాజమాన్యం - విజయం పాఠశాలలో విద్యార్థుల అష్టావధానం

సంక్షిప్తంగా..

రుణాలపై రైతులకు అవగాహన

యాదమరి: సహకార సంఘం ఆధ్వర్యంలో రైతులకిచ్చే రుణాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. సంఘం చైర్‌పర్సన్ చిత్రానాయుడు, సీఈవో గుణశేఖర్, అధికారులు, సంఘ ప్రతినిధులు పాల్గొన్నారు.

నీతి పద్యాల పుస్తకాల పంపిణీ

వెదురుకుప్పం: కార్వేటినగరం మండలం ఆర్కేవీబీపేట జడ్పీ ఉన్నత పాఠశాలలో శుక్రవారం నీతి పద్యాల పుస్తకాలను విద్యార్థులకు తెలుగు సాహిత్య సాంస్కృతిక సమితి కోశాధికారి పైనేని మురళి ఉచితంగా అందజేశారు. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

టీడీపీ సభ్యత్వ కార్డుల పంపిణీ

బంగారుపాళ్యం: నలగాంపల్లె పంచాయతీ పిడివి కండ్రిగలో టీడీపీ సభ్యత్వ కార్డులను పార్టీ నాయకుడు ఎన్సీ నవీన్ శుక్రవారం పంపిణీ చేశారు. లోకేష్, మాజీ ఎంపీటీసీ గిరిబాబు,సుజాత, నలగాంపల్లె శివ, పార్థసారథినాయుడు, శివాజి పాల్గొన్నారు.

ఖాతాదారులకు మెరుగైన సేవలు

నింద్ర: నింద్ర సహకార సంఘం ద్వారా ఖాతాదారులకు మెరుగైన సేవలందించడమే లక్ష్యమని చైర్మన్ వెంకటేశ్వరరావు అన్నారు. శుక్రవారం సంఘ కార్యాలయంలో రుణాలపై అవగాహన సదస్సు జరిగింది. డైరెక్టర్లు పెరుమాల్‌రెడ్డి, శివలింగం, సూపర్‌వైజర్ కృష్ణ, సీఈవో సురేష్‌బాబు, పిచ్చాటూరు డీసీసీబీ బీఎం శరవణకుమార్, రైతులు పాల్గొన్నారు.

ధ్యాన్‌చంద్ ఆదర్శనీయుడు



చిత్తూరు సెంట్రల్: హాకీ మాంత్రికుడు మేజర్ ధ్యాన్‌చంద్ ఆదర్శనీయుడని జిల్లా యువజన అధికారి ప్రదీప్‌కుమార్, డీఎస్‌డీవో బాలాజి తెలిపారు. ధ్యాన్‌చంద్ జయంతి సందర్భంగా శుక్రవారం బీఎస్ కన్నన్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో జాతీయ క్రీడా దినోత్సవం నిర్వహించారు. హెచ్ఎం కోమల, డీఎస్‌డీవో కోచ్‌లు శరత్, రఫీ, మైభారత్ సిబ్బంది, క్రీడాకారులు పాల్గొన్నారు.

'ఉపాధి' పనులపై సమీక్ష

యాదమరి: మండల పరిధిలో జరుగుతున్న ఉపాధి హామీ పథకం పనులను వేగవంతం చేయాలని ఏపీడీ మల్లికార్జున ఆదేశించారు. శుక్రవారం ఎంపీడీవో కార్యాలయంలో ఉపాధి సిబ్బందితో సమీక్షించారు.

నేటినుంచి స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ

బంగారుపాళ్యం/పెనుమూరు/గుడిపాల: స్మార్ట్ రేషన్‌కార్డులను శనివారం నుంచి పంపిణీ చేయాలని బంగారుపాళ్యం, పెనుమూరు, గుడిపాల తహసీల్దార్లు బాబూ రాజేంద్రప్రసాద్, శ్రావణ్‌కుమార్, శ్రీనివాసులు తెలిపారు. శుక్రవారం ఈ అంశంపై తమ కార్యాలయాల్లో డీలర్లతో సమీక్షించారు.

తెలుగును కాపాడుకుందాం



హరినాయుడిని సత్కరిస్తున్న నిర్వాహకులు

చిత్తూరు కల్చరల్: మాతృభాషను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి తెలుగు వాడిపై ఉందని సాహితీవేత్తలు, కళాకారులు పిలుపునిచ్చారు. శ్రీఆదర్శ విద్యావిహార్ పాఠశాలలో హరివిల్లు లలిత కళావేదిక ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవాన్ని శుక్రవారం నిర్వహించారు. అలాగే జడ్పీ మీటింగ్ హాల్‌లో జిల్లా రచయితల సంఘం ఆధ్వర్యంలో తెలుగు భాషా దినోత్సవం జరిగింది. ఈ కార్యక్రమాల్లో సాహితీవేత్తలు మునుస్వామి, భాస్కర్‌రెడ్డి, డాక్టర్ రామలక్ష్మి, శ్రీదేవి, గిరిధరన్, గోవిందన్, పార్థసారథి నాయుడు, పత్తిపాటి రమేష్ నాయుడు, అరుణ కుమారి, సహదేవనాయుడు పాల్గొన్నారు.